పంచతంత్ర నీతికథావళి

పరిశుద్ధ లేఖనములు.

1913

Printed at the Setu Press, Masulipatam & Published

by the Rev. J. B. Panes,

Masulipatam.



పరిశుద్ధ లేఖనములు

[illegible]

ఓపవిత్రుడా నేను నీధర్మశాస్త్రమునందు ఆశ్చర్య
కరమైన సంగతులను చూచునట్లు నాకన్నులు తెరువుము.
నాహృదయము నీస్తుతిని కైకొనునట్లు నాకొరకు తెరువు
ము. ఆత్మహీనుడనా నీకృపయను ఐశ్వర్యములోనుండి
ఇప్పుడు నన్ను పోషించుము—నీవాక్యము నాకు అవసరమైన
ఆహారముగాంచు నేనుదానిని బాగా రుచించుకొనునట్లు నన్ను
ప్రేరేపించి నడిపించుమని విన్నవినయముతో వేడుకొను
చున్నాను—ఆమేన్

పరిశుద్ధ లేఖనములు.

I ప్ర॥ లేఖనములు అనగా సత్యవేదములోని వాక్యములు దేవావేశమువలన కలిగి పూర్వమందుండిన పరిశుద్ధ మనుష్యులవలన వ్రాయబడెను.

వ॥లూకా 1: ఇశ్రాయేలీయుల దేవుడైన ప్రభువుస్తుతింప
68.70 బడునుగాక. ఆయనతన ప్రజలకు దర్శనమిచ్చి
వారికి విమోచనకలుగజేసెను. తనసేవకుడైన

దావీదువంశమునందు మనకొరకు రక్షణశృంగ
మును కలుగజేసెను. దీనిగూర్చి ఆయన ఆదినుండి
తనపరిశుద్ధప్రవక్తలనోట పలికించెను.

లూకా 24: అంతట ఆయన — మోషే ధర్మశాస్త్రములో
44-48 ను ప్రవక్తల గ్రంథములలోను కీర్తనలలోను నన్ను
గూర్చి వ్రాయబడియున్నవన్నియు నెరవేరవలెనని
నేను మీయొద్దనుండి మీతో చెప్పినమాటలు ఇ
వే అని వారితో చెప్పెను.. ... ఈసంగతులకు
మీరే సాక్ష్యులు.

అ॥కార్య సహోదరులారా యేసును పట్టుకొనినవారికి
ము॥1: 16 మార్గదర్శియైన యూదానుగూర్చి పరిశుద్ధాత్మ దా
వీదుద్వారా పూర్వము పలికినలేఖనము నెరవేర
వలసియుండెను.

II పేతురు 1: ఎందుకనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని
21 యిచ్ఛనుబట్టి కలుగలేదుగాని మనుష్యులు
పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని
([illegible]) చేతబోధించిరి.

II ఇహలోకమందుఆయన నివసించినప్పు
డు క్రీస్తు వః లేఖనములు ప్రామాణ్య
పు గ్రంథములని యెంచి వాటిలోనుండి
వాక్యములను ఎత్తి బోధించెను. అం
త్యదినమందు క్రీస్తుమాటలవలన మను
ష్యులు తీర్పు పొందుదురు.

మత్తయి అప్పుడుయేసు సాతానుచేత శోధింపబడుటకు
4:1-10 ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను. 2 వ
నలుబదిదినములు దివారాత్రులు ఉపవాసముం
డిన పిమ్మట ఆయన ఆకలిగొనగా 3 వ. ఆశోధ
కుడు ఆయన యొద్దకువచ్చి— నీవు దేవునికుమా
రుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించు
మనెను 4 వ. అందుకాయన:—
మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవు
ని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును.
వ్రాయబడి యున్నదనెను. 5 వ. అంతట సాతాను

పరిశుద్ధపట్టణముపైన ఆయనను తీసికొనిపోయి దేవాలయశిఖర
ముపైన ఆయనను నిలువబెట్టి చెప్పెను. నీవు దేవుని కుమారుడవై
తే క్రిందికి దుముకుము— ఆయన నిన్ను గూర్చి తనదూతల
కాజ్ఞాపించును.

నీ పాదమునెప్పుడైనను రాతికి తగలకుండ వారు నిన్ను
చేతులతో ఎత్తికొందురు. అని వ్రాయబడియు
న్నదని ఆయనతో చెప్పెను 7. వ. అందుకు యేసు
—ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవద్దని మరియొక చో
ట వ్రాయబడియున్నదని వానితో చెప్పెను. 8వ. [illegible]
ట సాతాను మిక్కిలి యెత్తయిన కొండమీదికి ఆయనను
తీసికొనిపోయి యీలోకరాజ్యము లన్నిటిని వాటిమహిమను
ఆయనకు చూపించి:- నీవు సాగిలపడి నాకు నమస్కా
రము చేసిన యెడల యిన్నియు నీకిచ్చెదనని ఆయనతో
చెప్పగా! యేసు వానితో —: సాతానా పొమ్ము— నీదేవు
డైన ప్రభువునకు నమస్కరించి ఆయనను మాత్రము
సేవింపవలెను.

మత్తయి అందుకు యేసు వారిని చూచి
21:42 — ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి
మూలకు తలరాయి ఆయెను.
ఇది ప్రభువు వలననే కలిగెను
ఇది మన కన్నుల కాశ్చర్యముగా నున్నది.
అను మాట మీరు లేఖనములలో ఎన్నడును చదువలేదా!

మత్తయి అందుకు యేసు— 29 వ. మీరు లేఖనములను
22:29-33. దేవుని శక్తిని ఎరుగక పొరబడు చున్నారు.
30 వ. పునరుత్థానమందు పెండ్లి చేసికొన
రు. పెండ్లి కియ్యబడరు; పరలోకమందున్న
దూతలవలెనే యుందురు. 31 వ. మృతుల
పునరుత్థానమునుగూర్చి 32వ. నేను అబ్రాహాము దే
వుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవు
డనై యున్నానని దేవుడు మీతో చెప్పినమాట
మీరు చదువలేదా? 33 వ. ఆయన సజీవులకే
దేవుడుగాని మృతులకు దేవుడుకాడని వారితో
చెప్పెను. జనులదివిని ఆయన బోధకాశ్చర్య
పడిరి.

ప॥ లూకా గా రచించిన ఆయన నాకు చెప్పిన సువార్తము
4:16-21 వచనము. తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు
సునగోగులోకి వెళ్లి చదువుటకై నిలుచుండగా
17 వ. ప్రవక్తయైన యెషయా గ్రంథమాయన
చేతి కియ్యబడెను.;
ఆయన ఆ గ్రంథము విప్పగా—

18 వ. యెహోవా ఆత్మ నామీద నున్నది
బీదలకు సువార్త ప్రకటించుటకై
ఆయన నన్నభిషేకించెను.
చెరలో నున్న వారికి విడుదలను,
గ్రుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించు
టకును, నలిగినవారిని విడిపించుటకును.

19 వ. యెహోవా హితవత్సరము ప్రకటించుటకును,
ఆయన నన్ను పంపియున్నాడు.
20 వ. అని వ్రాయబడినచోటు ఆయనకు దొరకెను
21 వ. ఆయన గ్రంథము చుట్టి పరిచారకునికిచ్చి కూర్చుండెను
సునగోగులో నున్న వారందరు ఆయనను తేరిచూడగా ఆయన

[illegible]

లూకా అంతట ఆయన—ఓ అవివేకులారా ప్రవక్తలు చె
24: 25-27 ప్పిన మాటలన్నియు నమ్మని మందమతులారా
26 వ. క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో
ప్రవేశించుట అగత్యము కాదా అని వారితో చె
ప్పి 27 వ. మోషేయు సమస్త ప్రవక్తలును
మొదలుకొని లేఖనములన్నిటిలో తన్నుగూర్చిన
వచనముల భావము వారికి తెలిపెను.

యోహా నన్ను నిరాకరించి నా మాటల నంగీకరింపనివా
ను 12:48 నికి తీర్పుతీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన
మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును

III వ: లేఖనములు క్రీస్తునుగూర్చి సాక్ష్యమి
చ్చుచున్నవి— అవి ఆయనద్వారా
రక్షణనుగూర్చిన సంతోషకరమైన సు
వర్తమానమును,మనకు తెలుపుచున్నవి

ప॥యోహాను అధ్యాయములో మాట, [illegible] [illegible]
మ॥ 14.17 అలాగే 15 వ. వచనము [illegible]
[illegible] ద్వారా నిర్ణయించబడిన [illegible]
[illegible] [illegible].

16 వ. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందుటకై ఆయనను అనుగ్రహించెను.

17 వ. లోకము తనకుమారుని ద్వారా రక్షణపొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

ప॥యోహాను లేఖనములయందు మీకు నిత్యజీవముకలదని
మ॥ 5:39 తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు.
(పరిశోధించుడి) అవే నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

అ॥కార్య ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు
మ॥ 10:43 ఆయన నామమూలముగా పాపపరిహారము పొందు

వని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమి
చ్చుచున్నారని.

అ॥ కార్యము అతడు యేసే క్రీస్తు అని లేఖనముల ద్వారా
అ 18: 28 దృష్టాంతపరచి బహిరంగముగా యూదుల
వాదమును గట్టిగా ఖండించుచు వచ్చెను.

iv వ॥ లేఖనములుసత్యమార్గమును బైలుపర
చి అందులోనికి మనుష్యునినడిపించును,
అవి యేసుక్రీస్తునందున్న విశ్వాసము
ద్వారారక్షణార్థమైన జ్ఞానము కలుగ
చేయును.

కీర్తన 19: యెహోవా నియమించిన ధర్మశాస్త్రము య
7-8. థార్థమైనది. అది ప్రాణము తెప్పరిల్ల చేయును
యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీ
నులకు జ్ఞానము పుట్టించును.

8. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి. అవి
హృదయమును సంతోషపరచును. యెహోవా ఏర్పరచిన

ధర్మము నిర్మలమైనది. అది కన్నులకు వెలుగిచ్చును.
యెషయా ధర్మశాస్త్రమును ప్రమాణవాక్యమును విచారిం
8:20. చుడి. ఈ వాక్యప్రకారము వారు బోధించని
యెడల వారికి అరుణోదయము కలుగదు.

లూకా అందుకు అబ్రాహాము—వారియొద్ద మోషే
16:29-31 యును ప్రవక్తలు నున్నారు— వారిమాటలువిన
వలెనని అతనితో చెప్పగా!

30 వ. అతడు— తండ్రియైన అబ్రాహామా అలా
గనవద్దు, మృతులలోనుండి యొకడు వారియొద్దకు వెళ్లిన
పక్షమున వారుమారుమనస్సు పొందుదురని చెప్పెను.

31 వ. అందుకతడు-మోషేయు ప్రవక్తలును చెప్పి
నమాటలు వారువిననియెడల మృతులలోనుండి యొకడు
లేచినను వారునమ్మరని అతనితో చెప్పెను.

యో॥ యోహాను సత్యమందు వారిని ప్రతిష్ఠచేయుము; నీ
17:17. వాక్యమే సత్యము.

యో॥ యోహాను మరియు వేరే అనేకమైన సూచకక్రియలను
20:30-31 యేసు శిష్యులఎదుట చేసెను. అవి యీ

గ్రంథమందు వ్రాయబడి యుండలేదు 31 వ.
గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీ
రు నమ్మునట్లు నమ్మి ఆయన నామమందు జీవము
పొందునట్లును ఇవి వ్రాయబడెను.

రోమా15:4 ఏమనిన ఓర్పువలనను లేఖనముల వలని ఆదర
ణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమం
దు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కల్గు
నట్లు వ్రాయబడినవి.

II తిమో విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు
థయు 3: కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను
14-15. బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక నీవు నే
ర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన
నేర్చుకొంటివో ఆసంగతి తెలిసికొని వాటి
యందు నిలకడగా నుండుము—

యాకోబు అందుచేత సమస్త కల్మషమును విస్తరించుచున్న
1:21. దుష్టత్వమునుగాని, లోపల నాటబడి మీయా
త్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును

సాత్వికముతో సంగీత ఉండుది.

V వ: శోధనములను ఆసక్తితో ప్రార్థన
పూర్వకముగా పరిశోధించి హృదయమునం
దు వాటిని నిక్షేపముగా పరిశోధించి
హృదయమందు వాటిని నిక్షేపముగా
దాచిపెట్టి ధ్యానించుకొనవలెను.

ద్వితీయో కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయ
11:18. ములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని
మీ చేతుల మీద సూచనలుగా కట్టుకొనుము.
అవి మీ కన్నుల నడుమ బాసికములుగా నుండ
వలెను.

వ: లూకా ఆయన ఈ మాటలు చెప్పుచుండగా జన
11:27-28 సమూహములోనున్న యొక స్త్రీ ఆయనను చూచి-
నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనము
లును ధన్యములైనవని కేకవేసి చెప్పగా ఆయన-
అవును గాని, దేవుని వాక్యమును విని
గైకొనువారు మరిధన్యులని చెప్పెను.

వ॥ యోహా లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని
ను 5: 39- తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవి
40,40.47 నన్నుగూర్చి సాక్ష్యము చెప్పుచున్నవి. 40వ. గాని
మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రా
నొల్లరు 44 వ. అద్వితీయదేవునివలన వచ్చు
మెప్పును కోరక యొకరివలన నొకడు మెప్పుపొం
దుచున్న మీరెలాగు నమ్మగలరు! 45 వ. నేను
తండ్రియొద్ద మీమీద నేరము మోపుదునని తలం
చకుడి; మీరాశ్రయించుచున్న మోషే
మీమీద నేరము మోపువాడు. 46 వ. అతడు
నన్నుగూర్చి వ్రాసెను. గనుక మీరు మోషేను
నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. 47 వ
మీరతని నమ్మనియెడల నామాటల నెలాగు
నమ్ముదురనెను.

కొలొస్సై 3: సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబం
16 ధమైన పద్యములతోను ఒకనికొకడు బోధిం
చుచు బుద్ధిచెప్పుచు కృపాసహితముగా మీహృ

దశకములలో దేవునిగూర్చి గానము చేయుదు
నను సర్వవిధములైన జ్ఞానముతో క్రీస్తువాక్యము
మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

యాకోబు 1: నా ప్రియసహోదరులారా మీ రీసంగతి
19-22 యెరుగుదురు. గనుక ప్రతిమనుష్యుడు వినుటకు
వేగిరపడువాడును మాటలాడుటకు నిదానించు
వాడునై యుండవలెను. 20 వ. ఎందుకనగా
దేవునిదృష్టికి నరునికోపము నీతిని నెరవేర్చదు.
21 వ. అందుచేత సమస్తకల్మషమును విరవి
గుచున్న దుష్టత్వమును మాని లోపల నాటబడి
మీయాత్మలను రక్షించుటకు శక్తిగల వాక్య
మును సాత్వికముతో నంగీకరించుడి. 22 వ. మీ
రు వినువారుమాత్రమే కాక వాక్యప్రకారము
ప్రవర్తించువారునై యుండుడి. వినువారుమాత్ర
మైతే మిమ్మును మీరే మోసపుచ్చుకొందురు.

vi వ: శోధనములు అందరికిని పిల్లలకు నవా
బోధింపబడవలెను, ఇంట్లో నేమి ప్రయా

గనుండేమి ఎక్కడనుండినను వాటిని గూర్చి సంభాషించి తెలుపుచుండవలెను.

ద్వితీయోప: నేడు నేను నీకాజ్ఞాపించు ఈమాటలు నీహృ
6-9 దయములో నుండవలెను 7 వ. నీవు నీకుమా
రులకు వాటిని అభ్యసింపజేసి, నీయింటకూ
ర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడు పండు
కొనునప్పుడును లేచునప్పుడును వాటిని నీ చేతి
కి కట్టుకొనవలెను 8 వ. అవి నీకన్నులనడుమ
బాసికములవలె నుండవలెను 9వ. నీయింటిద్వార
బంధములమీదను నీగవునులమీదను వాటిని వ్రా
యవలెను.

ద్వితీయోప: నీదేవుడైన యెహోవా ఏర్పరచుకొను స్థల
31: 11-13 మందు ఇశ్రాయేలీయులందరు ఆయనసన్నిధిని
కనబడి పర్ణశాలల పండుగ ఆచరించునప్పుడు
ఇశ్రాయేలీయులందరి యెదుట ఈ ధర్మశాస్త్రము
ను ప్రకటించి వారికి వినిపింపవలెను.

12 వ. నా దేవుడైన యెహోవాను భయపడి శుద్ధ
ర్మశాస్త్ర కార్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు పురు
షులేమి స్త్రీలేమి పిల్లలేమి నీ పురములలోనున్న పరదేశులేమి
వారిని విని నేర్చుకొనుటకై అందరిని పోగుచేయవలెను.

16 వ. ఆలాగు నేర్చుకొనిన తరువాత దాని నెరుగని
వారి సంతతివారు దానిని విని మీరు స్వాధీనపరచుకొను
టకు యొర్దానునదిదాటబోవుచున్న దేశమున మీరు బ్రదుకు
దినములన్నియు నా దేవుడైన యెహోవాకు భయపడుట
నేర్చుకొందురు.

మలాకీ (కడమాటలయిన) యెహోవాయందు భయభక్తి
3: 16-17 గలవారు ఒకరితో నొకరు మాటలాడుకొను
చుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను.
మరియు యెహోవాయందు భయభక్తులు కలిగి
ఆయన నామమును స్మరించుచునుండు వారికి జ్ఞా
పకార్థముగా గ్రంథము ఆయన సముఖమున
నందు వ్రాయబడెను.

17 వ. నేను నియమించబోవు దినమురాగా వారు
నాస్వకీయ సంపాద్యమై యుందురు; తండ్రి తన్ను సేవించు

కుమారుని కనికరించునట్లు నేను వారిని కనికరించుదును
సైన్యముల కధిపతి యగు యెహోవా సెలవిచ్చుచున్నాడు
అ॥ కార్య — పౌలు థెసలొనీకలో చెప్పిన సమాజమువారి
యుల 17: బెరయకు వెళ్లి...... లేఖనములలో నుండి దృష్టాం
2-11 తములనెత్తి విప్పి చెప్పుచు, వారితో మూడు
విశ్రాంతిదినములు తర్కించుచుండెను. 11 వ.
వీరు థెస్సలొనీకలో నున్నవారికంటె ఘను
లై యుండిరి గనుక సంపూర్ణాసక్తితో
వాక్యము నంగీకరించి వారుచెప్పిన సంగతులు
ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖన
ములు శోధించుచు వచ్చిరి.

VII వ॥ లేఖనములు— ఆత్మను వర్ధించుట
కును దేవునికృపయందు అభివృద్ధిని గ
లుగచేయుటకును దేవుని జనులహృద
యములను ఆదరించి సంతోషపరచు
టకును—దేవుడు నియమించిన సాధన
ములు.

కీర్తన 19: యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథా
7-8 ర్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లచేయును. యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. 8 వ యెహోవా యుపదేశములు నిర్దోషమైనవి. అవి హృదయమును సంతోషపరచును, యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది. అది కన్నులకు వెలుగిచ్చును.

కీర్తన 119: యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధపరచు
9,11,93, కొందురు? నీ వాక్యమును బట్టి దాని జాగ్రత్త
111,130 గా చూచుకొనుట చేతనే గదా?

11 వ. నీయెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీవాక్యముంచుకొని యున్నాను. 93 వ నీయుపదేశములవలన నీవు నన్ను బ్రతికించితివి. నే నెన్నడును వాటిని మరువను. 111 వ నీ శాసనములు నాకు హృదయానందకరములు అవి నాకు నిత్యస్వాస్థ్యమని భావించుచున్నాను. 130 వ. నీవాక్యములు వెల్లడి యగుటతోడనే

వెలుగొందుచున్నది. అది తెలిసి లేని వారికి తెలియజేయుచున్నాము.
1892 సం. విస్తారమైన లోకప్రసాదము సంపాదించిన వారిలో
పేరొందిన మాటలనెట్టి నేను సంతోషించు చున్నాను.

అపొ. కార్య ఇప్పుడు దేవునికిని ఆయన కృపావాక్యము
ములు 20:32 నకును మిమ్ము నప్పగించుచున్నాను. ఆయన
మీకు క్షేమాభివృద్ధి కలుగజేయుటకును పరిశు-
ద్ధపరచబడిన వారందరిలో స్వాస్థ్య మనుగ్రహిం
చుటకును శక్తిమంతుడు.

II తిమొతి దైవజనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు,
యొ 3:16 సిద్ధపడియుండునట్లు ప్రతిలేఖనము దైవా
వేశము వలన కలిగి ఉపదేశించుటకును ఖండిం
చుటకును తప్పుదిద్దుటకును నీతియందు శిక్ష
చేయుటకును ప్రయోజనకరమై యున్నది.

హెబ్రీ) ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బల
4:12. మైనదై రెండంచులుగల యెటువంటిఖడ్గ
ముకంటెను, వాడిగానుండి ప్రాణాత్మలను కీళ్ల
ను మూలుగను విభజించునంతమట్టుకు దూసి

ము, హృదయము యొక్క తలంపులను ఆలోచ
నలను శోధించు చున్నది.

I పేతురు.2: ప్రభువు దయాళుడని మీరు రుచి చూచి
1-3 యున్నారు గనుక సమస్తమైన దుష్టత్వమును
సమస్తమైన కపటమును వేషధారణను అసూ
యను సమస్త దూషణమాటలను మాని, రక్షణ
పొందుటకై క్రొత్తగా జన్మించిన శిశువులను
పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన
ఎదుగు నిమిత్తము ఆపాలు అపేక్షించుడి.

ప్రకటన1:3 సమయము సమీపించినది గనుక ఈ ప్రవ
చన వాక్యములు చదువువాడును వాటిని విని
యిందులో వ్రాయబడిన సంగతులు గైకొనువా
రును ధన్యులు.

VIII మనుష్యుడు స్వాభావికముగా తన
స్వజ్ఞానముచేత నా లేఖనములను గ్ర
హించుకొన లేడు. ఆయన వెలుగువా

రందరిని వెలిగించుపరిశుద్ధాత్మయే వా
టిభావమును బైలుపరచును.

సు॥ యోహా॥ నేను మీయొద్ద నుండగానే యీ మాటలు
సు॥ 14:25,26. మీతో చెప్పితిని 1.26. వ, ఆదరణకర్త అన
గా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధా
త్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో
చెప్పిన సంగతు లన్నియూ మీకు జ్ఞాపకము
చేయును.

సు॥ యోహా॥ అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన
సు॥ 16:13,14 ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్య మంతయూ
గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును.
ఆయన తనంత తానే యేమియూ బోధింపక
వేటిని వినునో వాటిని బోధించి జరుగబోవు
సంగతులను మీకు తెలియజేయును. 14 వ.
ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియ
జేయును గనుక నన్ను మహిమపరచును.

1 కొరింథీ 2:9-14 దేవుడు తన్ను ప్రేమించువారికొరకు సిద్ధపరచినవి ఏ కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడియున్నది. 10.వ. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు; ఆ యాత్మ అన్నిటిని దేవుని మర్మములనుకూడ పరిశోధించుచున్నాడు 11.వ. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరెవరికి తెలియును. ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే మరిఎవనికిని తెలియవు. 112 వ. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవునియొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. 13వ. మనుష్యజ్ఞానము నేర్పుమాటలతో కాక ఆత్మసంబంధమైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూచుచు ఆత్మ నేర్పుమాటలతో వీటినిగూర్చియే మేము బోధించు

యున్నాము. 14 వ. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మవిషయములను అంగీకరింపడు, అవి అతనికి వెర్రితనముగా నున్నవి. అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపలేడు.

IX దేవుని జనులు పరిశుద్ధ లేఖనములను ప్రేమింతురు.

యోబు, ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగ
23:12. లేదు. ఆయన నోటిమాటలను నాకు అవసరమై
న ఆహారముకంటె ఎక్కువగా ఎంచితిని.

కీర్తన 1: దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపు
1-6. ల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చుం
డు చోటను కూర్చుండక యుండి, యెహోవా
ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము
లు దానిని ధ్యానించువాడు ధన్యుడు. వాడు
ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె
నుండును. వాడు చేయునదంతయు సఫలమగు

గును. 4 వ దుష్టులు అలాగున నుండక గాలి
చెదర గొట్టు పొట్టువలె నుందురు 5 వ. కా
బట్టి న్యాయవిమర్శలో దుష్టులును నీతిమం
తుల సభలో పాపులును నిలువరు 6 వ. నీతిమం
తులమార్గము యెహోవాకు తెలియును. దుష్టు
ల మార్గము నాశనమునకు నడుపును.

కీర్త న 119:11, 16, 104, 105, 140, 148.

నీయెదుట నేను పాపము చేయకుండునట్లు
నాహృదయములో నీవాక్యముంచుకొని యు
న్నాను. 16 వ. నీకట్టడలను బట్టి నేను ఆ
నందింతును, నీవాక్యమును నేను మరువక యుం
దును.

104 వ నీయుపదేశములవలన నాకు వివేకము కలి
గెను. కపటమార్గము లన్నియు నా కసహ్యము లాయెను.
105 నీవాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు
వెలుగునై యున్నది. 140 వ నీమాట మిక్కిలి స్వచ్ఛ
మైనది, అది నీ సేవకునికి ప్రియమైనది. 148 వ నిదిధ్యాస

వాక్యమును నేను ధ్యానించుటకై నా కన్నులు రాత్రిజా
ములు కాకమునుపే తెరువబడును.

వ॥ యోహా లోకములోనుండి నీవు నాకనుగ్రహించిన
ను 17: 6. మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని.
వారు నీవారైయుండిరి, నీవు వారిని నాకనుగ్ర
హించితివి; వారు నీవాక్యము గైకొనియు
న్నారు.

X అవిధేయులును అవిశ్వాసులును దేవు
నివాక్యమును వినకపోవుదురు. ఇట్టివా
రందరినిగూర్చి దేవుడు తీర్పుచేయును.

సామెతలు నేను పిలువగా మీరు వినకపోతిరి. నాచేయి
1: 24-25 చాపగా ఎవరును లక్ష్యపెట్టక పోయిరి. 25 వ
26,28,29 నేను చెప్పినబోధ యేమియు మీరు వినక త్రో
సివేసితిరి. నేనుగద్దింపగా లోబడకపోతిరి. 26 వ. కాబట్టి
మీకు అపాయము కలుగునప్పుడు నేను నవ్వెదను. మీకు

క్షయము వచ్చునప్పుడు నేను అపహాస్యము చేసెదను 28 వ. అప్పుడు వారు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టెదరు, గాని నేను ప్రత్యుత్తర మియ్యకుందును. నన్ను శ్రద్ధగా వెదకెదరుగాని నేను కనబడకుందును. 29 వ. జ్ఞానము వారికి అసహ్యమాయెను. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వారి కిష్టము లేకపోయెను.

యెషయా 5: సైన్యముల కధిపతియగు యెహోవా ధర్మ
24. శాస్త్రము నిర్లక్ష్యపెట్టుదురు, ఇశ్రాయేలుయొక్క
పరిశుద్ధ దేవుని వాక్యమును తృణీకరించుదురు.
కాబట్టి అగ్నిజ్వాలలవంటి కొయ్యకాలులను
కాల్చివేయునట్లు ఎండిన గడ్డిమంటలో భస్మ
మగునట్లు వారివేరు కుళ్లిపోవును. వారి పుష్ప
ధూళివలె పైకి ఎగిరిపోవును.

జెకర్యా 7: అయితే వారు ఆలకింప నొల్లక మూర్ఖులై వి
11-12 నకుండ చెవులు మూసికొనిరి. 12వ. ధర్మశాస్త్ర
ము పూర్వికులైన ప్రవక్తలద్వారా సైన్యముల
కధిపతియగు యెహోవా తన ఆత్మ ప్రేరేపణ

చేత తెలియచేసిన మాటలను తాను వినకుండునట్లు హృదయములను కురువిందమువలె కఠినపరచుకొనిరి. గనుక సైన్యముల కధిపతియగు యెహోవానుండి మహా క్రోధ వారిమీదికి వచ్చెను. 13 వ. కాబట్టి సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా— నేను పిలిచినప్పుడు వారు ఆలకింపక పోయిరి. గనుక వారుపిలిచి నప్పుడు నేను ఆలకింపను.

వ॥యోహా దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు
ను8:47. వినును. మీరు దేవునిసంబంధులు కారు; గనుకనే
మీరు వినరని చెప్పెను.

ప్రార్థన.

శ్రీమంతుడవైన ఓ ప్రభువా మా బోధకొరకు పరిశుద్ధలేఖనము లన్నియు వ్రాయించితివి గనుక మేము వాటిని విని చదువుకొని గుర్తుపట్టి నేర్చుకొని లోలోపల ధ్యానించుకొని నీ పరిశుద్ధ వాక్యమువల్లనైన ఆదరణవలన సహనము కలవారమై మా రక్షకుడైన యేసుక్రీస్తునందు నీవు మాకు దయచేసిన నిత్యజీవముయొక్క శుభనిరీక్షణ నంగీకరించి యెప్పుడును విడువకుండునట్లుదయచేయుము-ఆమేన్


10442